గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 02-11-2021

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-11-02 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2021-11-03 | 2021-11-04 | 2021-11-05 | 2021-11-06 | 2021-11-07 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 24 | 16 | 64 | 64 | 57 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.0 | 31.3 | 32.3 | 32.8 | 31.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.1 | 19.1 | 19.8 | 19.5 | 19.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 95 | 94 | 93 | 91 | 93 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 74 | 65 | 67 | 66 | 67 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.8 | 8.1 | 6.4 | 5.9 | 6.5 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 71 | 68 | 71 | 34 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

మినుము, పెసర విత్తుకొనే రైతులు తప్పనిసరిగా కిలో విత్తనానికి 2.5 గ్రా. థైరామ్ / కాప్టాన్ తో విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

In view of rain forecast farmers are advised to protect the harvested produce with plastic sheets.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వరిలో గింజ రంగు మారి నల్లనొక్కు తెగులు ఆశించే అవకాశం వుంది. వర్షం ఆగిన వెంటనే నివారణగా ప్రొపికొనజోల్ (టిల్ట్) 1 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి వెన్నులు తడిసేలా పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • నీటి వసతి క్రింద నవంబరులో వేరుశనగ విత్తేందుకు సిద్ధపడుతున్న రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టెబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు ఇది అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ 0.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వంకాయలు | ప్రస్తుత వాతావరణం వంగలో కాయ మరియు కొమ్మ తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా పురుగు ఆశించిన కాయలు, కొమ్మలను త్రుంచి, తీసి నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి. లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |